## కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధికి

# సహకరించండి..

## కొత్తగూడెం మున్సిపాలిటి చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి




- నిరుపేదలకు కేటాయించిన డబుల్ ఇండ్లను అప్పగించాలి
- జి.ఓ. క్రమబద్ధీకరణ పెండింగ్ పట్టాల సమస్య పరిష్కరించాలి
- కమ్యూనిటి హాళ్ళ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి
- ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలి
- రామవరం పరిధిలో ఉన్న ఏడు వార్డుల్లో పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించాలి
- జిల్లాకు విచ్చేసిన నలుగురు మంత్రులకు విజ్ఞప్తి

**కొత్తగూడెం, జూన్27(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని, నిరుపేదలకు కేటాయించిన డబుల్ ఇండ్లను అప్పగించాలని, జి.ఓ. క్రమబద్ధీకరణ పెండింగ్ పట్టాల సమస్య పరిష్కరించాలని, కమ్యూనిటి హాళ్ళ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని, రామవరం పరిధిలో ఉన్న ఏడు వార్డుల్లో పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించాలని, అందకు తగిన చర్యలు తీసుకోని అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కొత్తగూడెం మున్సిపాలిటి చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి విజ్ఞప్తి చేశారు.





కొత్తగూడెం పురపాలక సంఘమునకు అమృత్ పథకం ద్వారా రూ.124.48 కోట్ల నిధులతో మంజూరు కాబడిన మంచినీనిటి సరఫరా అభివృద్ధి పథకము శంఖుస్థాపన కార్యక్రమము సందర్భంగా కొత్తగూడెంకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విధ్యుత్ శాఖా మంత్రి భట్టి విక్రమార్కని, రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ, ఇన్‌ఫర్‌మేషన అండ్ పబ్లిక్ రిలేషన్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుని కొత్తగూడెం మున్సిపల్ అభివృద్ధికి సంబందించిన పలు అంశాలపై కొత్తగూడెం మున్సిపాలిటి చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కోరారు. గతంలో స్వంత గృహములు లేని నిరుపేదలకు లాటరీ పద్ధతిన కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి యించి, వారికి అప్పగించాలని, కొత్తగూడెం మున్సిపాలితో నిరుపేదలకు ప్రభుత్వం కేటాయించిన 75.00 చ.గజాల ఖాళీ స్థలములో ఇందిరమ్మ పథకం ద్వారా గృహాలు మంజూరు చేయించి వారికి మౌలిక సదుపాయాలు విద్యుత్, నీరు, డ్రెయిన్ లు ,రోడ్లు మొదలగు వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం పట్టణంలో జి.ఓ. క్రమబద్ధీకరణ పట్టాల కొరకు తరఖాస్తూ చేసుకొని 25% సొమ్ము చెల్లించిన వారి పెండింగ్ దరఖాస్తులు పరిశీలించి వెంటనే పట్టాలు జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. నిరుపేద లబ్దిదారులకు రేషన్ కార్డులు, పెన్షన్ మంజూరు చేయించాలని, పట్టణములోని 27వ వార్డు నందు ఇండోర్ స్టేడియంకు స్థలం కేటాయించబడి నిర్మాణము కొరకు డి.యమ్.యఫ్.నిధులు నుండి నిధులు మంజూరు కాబడియున్నవి, అట్టి నిర్మాణ పనులు ప్రారంబించి పూర్తి చేయుటకు సంబంధిత అధికారులకు తగిన ఆదేశములు జారీ చేసి క్రీడాకారులకు ఉపయోపడే విధంగా సహకరించాలని తెలిపారు. కొత్తగూడెం మున్సిపాలిటి నందు కమ్యూనిటి హాళ్ళ నిర్మాణము కొరకు నిధులు మంజూరు చేయాలని, కొత్తగూడెం పట్టణము లో జాతీయ రహదారి ఇరువైపులా సైడ్ డ్రైనేజీల నిర్మాణము చేయాలని, కొత్తగూడెం పట్టణ కూలీలైన్ (రైతు బజార్) నందు



నిర్మాణములో ఉన్నటు వంటి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు గాను తగు చర్యలు తీసుకోవాలని, కొత్తగూడెం మున్సిపాలిటి పరిధిలో ఉన్న సింగరేణి ఖాళీ స్థలాలు కొత్తగూడెం మున్సిపాలిటికి స్వాధీన పర్చుటకు తగిన చర్యలు తీసుకోవాలని, కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామవరం పరిధిలో ఉన్నటువంటి (7) మున్సిపల్ వార్డుల యందు నివాసము ఉంటున్న వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించుట కొరకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా కొత్తగూడెం మున్సిపాలిటి చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటి చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి విజ్ఞప్తిని సానుకూలంగా విన్న మంత్రులు గూడెం మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.









## 35 వార్డ్ సమస్యలపై భట్టికి కౌన్సిలర్ బండారి వినతి

**కొత్తగూడెం, జూన్27(కెరటం ప్రతినిధి)**



మంచినీటి సరఫరా అభివృద్ధి పథకానికి శంకుస్థాపనకు కొత్తగూడెం విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి 35 వార్డ్ కౌన్సిలర్ రుక్మంగధర్ బండారి వార్డ్‌లో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కమ్యూనిటీ హాల్‌కు రూ.50లక్షలు మంజూరయ్యి టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయి ఏడాది అవుతున్నా స్థలం లేక నిలిచిపోయిందని, నిరుపయోగంగా ఉన్న సింగరేణి స్థలాన్ని కేటాయించాలని కోరారు. కొత్తగూడెం పట్టణంలో గత 60 సంవత్సరాల క్రితం నిర్మించిన కూలీ లైన్ హై స్కూల్‌కు ప్రత్యేక నిధులు కేటాయించి నూతన స్కూల్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. సూర్య ప్యాలెస్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో మున్సిపాలిటీ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని ఆ నిర్మాణం వల్ల మున్సిపల్‌కు ఆదాయం వస్తుందని, నిధులు సరిగా మంజూరు కాకపోవడం వల్ల ఆ స్థలంలో ఎలాంటి నిర్మాణం చేపట్టడంలేరని, ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఉపముఖ్యమంత్రి బట్టిని కోరారు.